క్లుప్తంగా

పకడ్బందీగా వ్యయ పరిశీలన

శ్రీకాకుళం పాతబస్టాండ్: సాధారణ ఎన్నికలు–2024లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ టీం సభ్యులకు గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఎన్నికల కోడ్‌పై అవగాహన

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, మీడియా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల నోడల్ అధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్.వెంకట్రామన్ సూచించారు. జిల్లా పరిషత్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులకు సాధారణ ఎన్నికలు–2024 పై వర్క్ షాప్ గురువారం నిర్వహించారు.

బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న పాపినాయుడు

ఎచ్చెర్ల క్యాంపస్: బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎచ్చెర్ల ఐసీడీఎస్ సెక్టార్ సీడీపీవో పాపినాయుడు అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ వర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామం యూనిట్‌గా బాల్య వివాహాలపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాల కారణంగా మాతాశిశు మరణాలు సంభవిస్తాయని అన్నారు. బాలికలను చదివించాలని, లింగ వివక్ష రహిత సమాజం లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు స్ఫూర్తిదాయకం



భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సేవలు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం వెనుక రెడ్‌క్రాస్ పరిపాలనా విభాగం, నైపుణ్యాభివృద్ధి విభాగ భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం రక్తదాతలను అభినందిస్తు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, డీఎంహెచ్‌ఓ బి.మీనాక్షి, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్, ఎం.కల్యాణ చక్రవర్తి, పి.శ్రీకాంత్, బి.సతీష్, పెంకి చైతన్య, చిన్మయరావు, నంది ఉమాశంకర్, పవన్ కుమార్, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

గార: చల్లపేట సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్.భైరాగినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వప్పంగి, వాడాడ, రామచంద్రాపురం, గొంటి, బలరాంపురం, అంపోలు, శ్రీకూర్మం, కె.సైరిగాం పంచాయతీల వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామాల స్వరూపం మారింది



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల స్వరూపం మారిందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌తో కలిసి రూ. 40 లక్షలతో నిర్మించిన పొన్నాడ గ్రామ సచివాలయం –1 భవనం, రూ. 32 లక్షలతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనం, రూ 10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్‌లను గురువారం ప్రారంభించారు. అనంతరం వలంటీర్లను సత్కరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, నాయకులు నేతింటి నీలం, బగ్గు రాజారావు, గుండ భాగ్యశ్రీ, లింగాల లక్ష్మణరావు, సర్పంచ్ నేతింటి యమున, ఎంపీటీసీ సభ్యులు అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి ఉన్నారు.

'ఒకపూటే పని చేయించాలి'

గార: వేసవి సీజన్ కావడంతో ఉపాధి పనులను ఒక పూటకే పరిమితం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం డిమాండ్ చేశారు. మండలంలోని రామచంద్రాపురంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు జి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



స్త్రీమూర్తి.. స్వయంశక్తి

మహిళలను గౌరవిద్దాం

మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం పలుచోట్ల ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళామణులను సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ పి.శ్రీదేవి, టీచర్లు, సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: సంస్కార్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆకట్టుకున్న బాలికల వేషధారణ



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో వీసీ రజని, పైడి రజని, ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, అధ్యాపకులు



శ్రీకాకుళం అర్బన్: శాంతా అనురాగ నిలయంలో జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న నాబార్డు డీడీఎం నాబార్డు వరప్రసాద్‌కుమార్



శ్రీకాకుళం న్యూకాలనీ: జీడీసీ మెన్ కాలేజ్‌లో జరిగిన వేడుకల్లో బీఆర్ఏయూ వీసీ రజని, ప్రిన్సిపాల్ పి.సురేఖ తదితరులు



శ్రీకాకుళం అర్బన్: మహిళా యోగా గురువులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో మాట్లాడుతున్న కమిషనర్ తమీమ అన్సారియా



శ్రీకాకుళం పాతబస్టాండ్: మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం అర్బన్: ఒకటో డిపోలో మహిళా కండక్టర్‌ను సత్కరిస్తున్న ఆర్టీసీ అధికారులు

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మహిళలకు అత్యధిక శాతం పథకాలు, పదవులు, రక్షణలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిచ్చారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం పార్టీ మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజులత అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ మహిళలే జగనన్నకి సైనికులుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పేడాడ రమణికుమారి, మాధవి వర్మ, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి పద్మావతి,, యాదవ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగు శారద, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, పి.సుగుణారెడ్డి, చల్ల అలివేలు మంగ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి

- గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో మంత్రి ధర్మాన



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: మేలు చేసిన ప్రభుత్వానికి మద్దతు పలకాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు మాటలు నమ్మి పొరపాటున ఓటు వేస్తే మన భవిష్యత్ తరాలు అంధకారంలోకి వెళ్లిపోతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అలికాం గ్రామంలో రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామస్థాయిలో పరిపాలన విధానానికి నాంది పలికిన ప్రభుత్వం ఇదేనన్నారు. 2.7 లక్షల మందికి గ్రామవార్డు సచివాలయాల్లో ఉద్యోగాలు కల్పించామన్నారు. అర్హతే ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం లేకుండానే లబ్ధిదారుల ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, పార్టీ నాయకులు చిట్టి రవికుమార్, రంది పాపారావు, రంది వాసు, గొండి బారికవాడు, రావాడ మోహన్, బెండు సంజీవరావు, కంచు వసంత, యజ్జల గురుమూర్తి, ఓటుపల్లి కృష్ణ బొబ్బాది చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామాభివృద్ధి



రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జె.ఆర్.పురం పంచాయతీ గరికిపాలెం కందలచెరువు నుంచి ముత్యాలమ్మ గుడి వరకు నిర్మించిన గ్రావెల్ రోడ్డును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి ఈ ప్రాంతంలో జరగలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 3 రూ. కోట్లతో రెండు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రం, సీసీ రహదారులు, కాలువలు, గ్రావెల్ రోడ్డు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, పంచాయతీ సర్పంచ్ బవిరి రమణ, పార్టీ నాయకుడు పచ్చిగుళ్ల సాయిరాం, ఇడదాసుల తిరుపతిరాజు, టీకి బ్రహ్మాజీ, పిన్నింటి సత్యంనాయుడు, రాయపురెడ్డి శ్రీను ఉన్నారు.

ప్రమాదాల నియంత్రణపై అవగాహన



పరిశ్రమ ఆవరణలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ మహాధన్ ఆగ్రిటెక్ లిమిటెడ్ పరిశ్రమ, పరిసర ప్రాంతాల్లో గురువారం అత్యవసర మాక్ డ్రిల్ నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తులు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మోనియా గ్యాస్ లీక్, ఇతర ప్రమాదాల సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రజలు రక్షణకు తీసుకోవల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిమాపక శాఖ, ఇతర అత్యవసర సర్వీసులు, పరిశ్రమ సిబ్బంది, స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించారు. ఆర్డీవో రంగయ్య, ఏపీపీసీఏ అధికారి రామారావు నాయుడు, డిప్యూటీ చీఫ్‌ఇన్‌స్పెక్టరాఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు తో కూడిన అధికారులు పర్యవేక్షించారు.

మహాశివరాత్రికి సర్వం సిద్ధం



విద్యుత్ అలంకరణలో జీవేశ్వరాలయం



కోటేశ్వరాలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న దేవదాయశాఖ జిల్లా అధికారి ప్రసాద్ పట్నాయిక్

శ్రీకాకుళం కల్చరల్: మహాశివరాత్రి వేడుకలకు నగరంలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాత శ్రీకాకుళం గ్రామదేవత పెద్దతల్లి ఆలయం వద్ద మహాశివరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శివజ్యోతి భక్త భజన బృందం సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆలయం వద్ద గురువారం బ్రోచర్ ఆవిష్కరించారు. గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి ఏర్పాట్లను దేవదాయశాఖ జిల్లా అధికారి ప్రసాద్ పట్నాయక్ పరిశీలించారు. ఈయనతో పాటు ఫెస్టివల్ అధికారి జి.గురునాధరావు, ప్రధాన అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తినాయుడు అన్నారు. కళాశాలలో ఎంబీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం నిర్వహించారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలు విద్యార్థులు గుర్తించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, విషయ పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రూ 33.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది కాంతులు విరజిమ్మేలా చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో పసగాడ మిల్లు జంక్షన్ నుంచి సూర్యమహల్ కూడలి వరకు రూ 33.50 లక్షలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్‌ను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ తమీమ్ అన్సారియా, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, ఎం.ఎస్.కె, చల్ల శ్రీను, మండవల్లి రవి, అంధవరపు రమేష్, పి.సుగుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి సీఎం జగన్



అంధవరపు సూరిబాబు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బీసీల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏలూరు బీసీ గర్జనలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన జగన్ వాటిని అమలు చేసిన విధానం, 2019 మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు పరిచిన అంశాలను, 2014లో టీడీపీ మ్యానిఫెస్టోలోని అంశాలను, చంద్రబాబునాయుడు–పవన్ కళ్యాణ్‌ల జయహో బీసీలోని అంశాలను చైతన్యవంతమైన బీసీలు తెలుసుకోలేనంత అమాయకులు కాదని స్పష్టం చేశారు.

కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి



నడిమివలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎచ్చెర్లలో మరోసారి పార్టీ జెండా ను ఎగురవేద్దామన్నారు. సేతుభీమవరం, గెడ్డ కంచరాం, పెనసాం, నడిమివలస గ్రామాల్లోని పార్టీ బూత్ కమిటీ సభ్యులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ఎచ్చెర్ల నియోజకవర్గం జేసీఎస్ ఇన్‌చార్జి డోల వెంకటరమణ, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, సర్పంచ్‌లు బాలిరమేష్, తొత్తడి రామారావు, ఎంపీటీసీ సభ్యులు కుదిరేళ్ల గోవిందరావు, పరశరావు మంగమ్మ, మీసాల దాన కర్ణ, బాలి అప్పలసూరి, నాగవరపు సాయి ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్లు



పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నాయకులు

శ్రీకాకుళం అర్బన్: సమాజంలో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు 12వ డివిజన్ ఇన్‌చార్జులు ఇ.శోభన్, పొన్నాడ రుషి అన్నారు. నగరంలోని గూనపాలెం 12వ డివిజన్ సచివాలయం పరిధిలో 187 మందికి జగనన్న ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్లు చేయించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.ఉమామహేశ్వరరావు, ఎస్.త్రినాథ్, ఆర్.యుగంధర్, డి.అప్పారావు, సచివాలయ వీఆర్వో ఇజాజ్ ఖాన్, సచివాలయ సిబ్బంది శ్రీనివాస్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పొన్నాం, అలికాం, బైరివానిపేట గ్రామాలకు చెందిన 160 పేద కుటుంబాలకు గురువారం అలికాం గ్రామంలో తహశీల్దార్ బి.వి.రాణి ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అర్హత పొందిన పట్టాలను సైతం ఇటీవలే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేశామని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వి.ఎస్.రాజు, వీఆర్వోలు గణేష్, పాపారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపస్ ఎంపికల్లో 121 మంది ఎంపిక

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధ, గురువారాల్లో చెన్నైకి చెందిన టీవీఎస్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఎంపికల్లో 121 మంది ఎంపికయ్యారు. 330 మంది విద్యార్థులు ఈ డ్రైవ్‌కు ఎంపిక కాగా 121 మందిని ఎంపిక చేసి, నియామక పత్రాలు అందజేశారు. రూ.19200 నెలవారీ వేతనానికి ప్రొడక్షన్ ట్రైనీలుగా ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియను హెచ్‌ఆర్ డిప్యూటీ మేనేజర్ దివాకర్‌తో కూడిన బృందం పర్యవేక్షించింది. డ్రైవ్‌లోచార్జి ప్రిన్సిపాల్ దామోదర్‌రావు, ప్లేస్ మెంట్ అధికారి యుగంధర్ పాల్గొన్నారు.

యోగా తరగతులు ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పెద్దపాడు వద్ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ సెంటర్‌లో హ్యాపీనెస్ యోగా తరగతులను జిల్లా ప్రతినిధి, ఏఓఎల్ టీచర్ డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు గురువారం ప్రారంభించారు.

మహిళా కళాశాల 5, 6 సెమిస్టర్ల ఫలితాలు వెల్లడి

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల విద్యార్థుల 5, 6 సెమిస్టర్ల రెగ్యులర్, సప్లమెంటరీ ఫలితాలను గురువారం ప్రిన్సిపాల్ కింతలి సూర్యచంద్రరావు వెలువరించారు. 87.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బీఏలో 89.23 శాతం, బీఎస్సీలో 83.77 శాతం, బీకాం జనరల్‌లో 100 శాతం, బీకాం ఒకేషనల్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, అసిస్టెంట్ కంట్రోలర్ పీఎస్ కనకదుర్గ, వై.ప్రశాంతి, సీహెచ్ కాత్యాయని, వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఎస్.పద్మావతి పాల్గొన్నారు.